94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

**ముస్లింలారా ఏకంకండి**

వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం.
వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న
సమాచారాన్ని మాతో షేర్ చేయండి
వెబ్‌సైట్‌లో పొందుపరచి అందరికీ
అందుబాటులో ఉంచుదాం.
76809 94755
wakfsoldiers@gmail.com
wakfproperties.blogspot.com
హుస్సేన్ ఖాన్, అమరావతి

# రాజధాని వార్తలు

Voice of Voiceless

**PLCB డెవలపర్స్**

రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్
డెవలప్‌మెంట్ కోసం
సంప్రదించండి
76809 94755, 9676844442

అమరావతి సంపుటి : 3 సంచిక 22, పేజీలు 4 వేల: రూ. 2.00 | ఆంధ్రప్రదేశ్ ‘ రాజధాని’ తొలి తెలుగు వార పత్రిక | సోమవారం 19- ఆదివారం 25, ఫిబ్రవరి, 2018

## ‘హోలీ మిర్చి’ బీబీసీ డాక్యుమెంటరీ



**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** గుంటూరు మిరపపై బీబీసీ డాక్యుమెంటరీ నిర్మిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన మిర్చి సన్నాలపై ‘హోలీ మిర్చి’ పేరుతో చిత్రాన్ని రూపొందించేందుకు ఆసియాలోని అతిపెద్దదైన గుంటూరు మిర్చియార్డుకు బీబీసీ వరల్డ్ బృందం పర్యటించింది. ఈ సందర్భంగా మిర్చియార్డు ఛైర్మన్ సుబ్బారావుతో వారు చర్చించారు. మిర్చి అమ్మకాలకు ఎలక్ట్రానిక్ వాణిజ్యం, రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం నూతనంగా రూపొందించిన ఇ-నామ్ వ్యవస్థలపై ఐటీసీ మేనేజర్ భాస్కర్‌ను బీబీసీ ప్రతినిధులు చెర్రీ, ఫ్రాన్సిస్, జాన్‌సామ్‌లు అడిగి తెలుసుకున్నారు. జర్మనీకిచెందిన ఇవ వీంగర్ట్, మాక్స్‌వీంగర్ట్‌లు ఈ డాక్యుమెంటరీ నిర్మాణం చేపట్టారు. పంట సమయం, ఉత్పత్తి అమ్మకాలు, ఎంతమంది రైతులు పంటను పండిస్తారు అనే విషయాలను కూలంకుషంగా తెలుసుకున్నారు. మిర్చిపంట చేతికొచ్చిన సమయంలో ప్రతిరోజు దాదాపు 10 వేల మంది పైగా రైతులు ఈ మిర్చియార్డులో అమ్మకాలు జరిపుతారని, ఏడాదికి రూ. 10 వేల కోట్లు ఆదాయం వస్తుందని, ఇక్కడి మిర్చిపౌడర్ (కారం)ను 12 దేశాలకు ఎగుమతి చేస్తామన్నారు. ప్రపంచంలో మెక్సికో చిల్లీ తరువాత ఖ్యాతి గాంచింది గుంటూరు మిర్చియేనని మార్కెట్ యార్డు ఛైర్మన్ సుబ్బారావు వెల్లడించారు. గతేడాది ఎక్కువ విస్తీర్ణంలో పంట పెంచడం ద్వారా రేటు తగ్గిందని ఆయన వివరించారు. మిరప వాణిజ్యంలో పారదర్శకత తమను ఎంతగానో ఆకట్టుకుందని బీబీసీ బృందం వెల్లడించింది.

## 24 నుంచి 26 వరకు అంతర్జాతీయ సీఐఐ సదస్సు

**రావా ప్రతినిధి, విశాఖపట్నం :** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఈనెల 24, 25,26ల్లో విశాఖ సాగరతీరాన్న జరగనుంది. ఈ కార్యక్రమానికి పారిశ్రామిక దిగ్గజాలైన రిలయన్స్, అదానీ గ్రూపులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు హాజరు కానున్నారు. కేంద్ర ప్రభుత్వం, సీఐఐ భాగస్వామ్యంతో ఆర్కేబీచ్ రోడ్డులోని ఎపీఐఐసీ మైదానంలో మూడు రోజుల సదస్సును ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభిస్తారు. ఇందులో 25 దేశాల ప్రముఖులతోపాటు రైల్వేశాఖ మంత్రి సురేష్ ప్రభు, కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీలు పాల్గొంటారని అధికారులు వెల్లడించారు. 2000 మంది విదేశీ, వెయ్యిమంది దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరవుతారు. ప్రొలోకాల్ ప్రకారం 117 మందికి స్వాగతం చెప్పాల్సి ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా వసతి, రవాణా, భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. 24న లూలూ గ్రూపు తలపెట్టిన భారీ కన్వెన్షన్ సెంటర్‌కు భూమి పూజ జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి భాగస్వామ్య సదస్సుల్లోని 328 అవగాహనా ఒప్పంద పత్రాలకు రూ.4.67 లక్షల కోట్ల పెట్టుబడులు, రెండో సదస్సులోని 665 అవగాహనా పత్రాలకు రూ. 10.54 లక్షల కోట్ల పెట్టుబడులు అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం నిర్వహించే మూడో సదస్సుల మరిన్ని నూతన వాణిజ్య వ్యాపార ఒప్పందాలు అత్యధిక పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. లాజిస్టిక్స్, ఆహారోత్పత్తులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారు.

## 5నుంచి అసెంబ్లీ సమావేశాలు

**8న బడ్జెట్ ఖరారైన మూహూర్తం**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ముహూర్తం ఖరారైంది. మార్చి 5వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని, 8వ తేదీ 2017-2018 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వ శాఖా అధిపతులు, కార్యదర్శిలు, మంత్రులతో సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బడ్జెట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ తేదీలును ఖరారు చేసిన సీఎం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పాత పద్ధతులతో ఏమీ సాధించలేమని, కొత్త విధానాలతోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఈ వాస్తవని తెలుసుకుని ప్రభుత్వ లక్ష్యాలకు తగ్గట్టు పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖల పనితీరుపై వివిధ ఏజెన్సీలు

- మిగతా 2 లో

## ఐటీ హబ్‌కు వేగంగా స్థల సేకరణ

- 25 ఎకరాలు కేటాయించేందుకు సన్నాహాలు
- కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు



**రాజధాని ప్రతినిధి, మంగళగిరి :** రాజధాని అమరావతి మంగళగిరిని ఐటీ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోంది. అందుబాటులో ఉన్న స్థలాలను ఎంపిక చూడాలని జిల్లా కలెక్టరుకు స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. 16వ నెంబరు జాతీయ రహదారి పక్కన 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రత్నాల చెరువులో 134 సర్వేనెంబరులో ఉన్న ఆక్రమణదారులను ఖాళీ చేయించి ఐ.టి. రంగ సంస్థలకు ఇవ్వాలని జిల్లా యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఎర్రచెరువు, నల్లచెరువు ప్రాంతంలో నాలుగు ఐ.టి. సంస్థలు వెలిశాయి. మరో 17 సంస్థలను నారా లోకేష్ ఒకే రోజు ప్రారంభించారు. ఇవన్నీ అద్దె భవనాల్లో ఏర్పాటు చేశారు.

**రత్నాల చెరువు ఎంపిక..**

ఐటీ సంస్థలకు ఒకే చోట భూమి కేటాయిస్తే ఐటీ రంగం అభివృద్ధికి చెందుతుందనే ఉద్దేశంతో మంగళగిరిలోని రత్నాల చెరువును ఎంపిక చేశారు. స్థానికంగా ఉన్న ఏపీ ఎన్. ఆర్.టి ఐ.టి. సంస్థలను ఆకర్షించి మంగళగిరిలో ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

**ఉద్యోగులతో మంగళగిరి రద్దీ..**

ఆటోనగర్ లోని ఐ.టి. పార్కులో రూ. 4,5 కోట్ల వ్యయంతో విద్యుత్తు సదుపాయం కల్పించారు. మరో రూ. 12 కోట్లతో తాగునీటి వసతికి ప్రత్యేక పథకం నిర్మిస్తున్నారు. ఇప్పటికే సుమారు 3500 మంది ఐ.టి. ఉద్యోగులు, శిక్షణకు వచ్చే వారితో మంగళగిరి ప్రాంతం రద్దీగా మారింది. వీరందరి రక్షణ కోసం డీజీపీ మాలకొండయ్య ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## నోటుకు కటకట

- బ్యాంకుల్లో ‘నో క్యాష్’ బోర్డులు
- పనిచేయని ఏటీఎంలు
- 4 నెలలుగా పట్టించుకోని ఆర్బీఐ





**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో కరెన్సీ కష్టాలు పతాకస్థాయికి చేరుకున్నాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. నాలుగు నెలలుగా నగదు కొరత ప్రజలను తీవ్రంగా వెంటాడుతోంది. రిజర్వ్‌బ్యాంక్ నుంచి సరిపడనంతగా డబ్బు రాకపోవడం వల్ల అరకొర లావాదేవీలతో సరిపెడుతూ బ్యాంకులు కాలం వెళ్లదీస్తున్నాయి. అవసరాలకు అనుగుణంగా లక్షల్లో డ్రా చేద్దామనుకునేవారికి వేలల్లో ముట్టచెబుతున్నాయి. కాస్త పెద్దమొత్తంలో కావలసినవారైతే ఒక రోజు ముందుగా బ్యాంకు మేనేజర్లకు సమాచారం అందించాల్సి ఉంది. డబ్బు కోసం వేచి ఉండే వారితో దాదాపు అన్ని బ్యాంకులు కిటకిటలాడుతున్నాయి. ఏటీఎంలు లేని రోజుల్లో ఏవిధంగా బ్యాంకులు ఉండేవో ఆ పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి. వివిధ బ్యాంకుల్లోని నగదును నిల్వ చేసే గదులు (చెస్ట్)లు నిండుకోవడంతో ఏటీఎంలన్నీ మూతబడ్డాయి. విదేశీ బ్యాంకులు తప్ప దేశీయ బ్యాంకులన్నింటిలోనూ ఇదే పరిస్థితి నెలకొని ఉంది. ఏటీఎం నుంచి రూ.3వేలకు మించి నగదును డ్రా చేయడానికి అవకాశం లేదు. రోజువారి అవసరాల కోసం ఏటీఎంల నుంచి డబ్బును డ్రా చేసేవారి క్యూలలో గంటల కొద్దీ సమయాన్ని వెచ్చిస్తున్నారు. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. శివరాత్రి సందర్భంగా పలు శైవక్షేత్రాలకు వెళ్లిన భక్తులు చేతిలో నగదు లేక, పనిచేయని ఏటీఎంలను చూసి ఏం చేయాలో తెలియక అయోమయానికి లోనయ్యారు. ఏదైనా వస్తువుల కొనుగోలు విషయంలో క్రెడిట్, డెబిట్, రూపే కార్డులను వినియోగించడంలోనూ ఇబ్బందులపాలయ్యారు. దేశంలో 2016 నవంబరు 8వ తేదీన పెద్దనోట్ల రద్దు తర్వాత ప్రారంభమైన కరెన్సీ కష్టాలు 15 నెలలు గడచినా కొనసాగడం పట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నారు. నోట్ల రద్దు క్రమంలో విడుదల చేసిన రూ.2వేల నోట్ల ముద్రణపై నియంత్రణ విధించడం.. మిగిలిన రూ.500, రూ.200, రూ.50, రూ.20 నోట్ల పునర్ముద్రణ జరిగినప్పటికీ ప్రజలకు చేరడంలో జాప్య వెరసి నోట్ల కష్టాలకు ప్రధాన కారణంగా ఆర్థికరంగానికి చెందిన నిపుణులు చెబుతున్నారు. బ్యాంకుల్లో జమ అయిన ఆయా మొత్తాలకు సరిపడినంత స్థాయిలో కొత్తనోట్లు రాకపోవడం కూడా మరో కారణంగా తెలుస్తోంది. అలాగే కేంద్రం తాజాగా తీసుకురావాలనుకున్న ‘ఫైనాన్షియల్ రిజల్యూషన్ డిపాజిట్ ఇన్సూరెన్’ (ఎఫ్ఆర్‌డీఐ) బిల్లు ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై పడినట్లు చెబుతున్నారు. ఈ బిల్లును తీసుకొస్తే బ్యాంకుల్లో వివిధ రూపాల్లో దాచుకున్న డబ్బుకు భద్రత లేకుండా పోతుందనే భయంతో చాలా మంది డిపాజిట్లు చేయడం నిలిపివేయడం, ఉన్న డిపాజిట్లను వెనక్కు తీసుకోవడం వల్ల నగదు కష్టాలు తారాస్థాయికి చేరినట్లు బ్యాంకు అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 9వేలకు పైగా ఏటీఎంలుండగా వాటిలో 90 శాతం ఏటీఎం కేంద్రాలు మూతబడ్డాయని ఖాతాదారులు చెబుతున్నారు.

**అన్నదాత అవస్థలు వర్ణనాతీతం**

కరెన్సీ కొరత ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా చూపుతోంది. ముఖ్యంగా అన్నదాతల అవస్థలు వర్ణనాతీతం. పంటను విక్రయించిన రైతు సొమ్ము చేసుకోవడం గగనమైపోతోంది. ధాన్యం విక్రయించిన రైతులకు నగదు చెల్లింపులు చేయడం ప్రభుత్వం, మిల్లర్లు, దళారులకు కష్టంగా మారింది. అలాగే స్వయం సహాయ సంఘాలకు రుణాల మంజూరు, వృద్ధాప్య, వితంతు తదితర పింఛన్ల చెల్లించేందుకు నగదు లేకపోవడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మార్కెటింగ్ యార్డులు, ఇతర ప్రైవేటు వ్యక్తులకు తమ ఉత్పత్తులను విక్రయించిన రైతన్నలు ఆయా మొత్తాలకు సంబంధించిన చెక్కులతో బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జనవరి నెలలో వరి, చెరకు, మొక్కజొన్న వంటి పంటలతోపాటు చిరుధాన్యాలు, వాణిజ్యపంటలైన మిర్చి, ప్రత్తి, పొగాకు తదితర పంటలు చేతికి రావడంతో విక్రయించడం పెద్ద సమస్యగా మారింది. ఒకవేళ పంటను అమ్మగా వచ్చిన సొమ్మును కనులారా చూడలేని పరిస్థితి. మరోవైపు చేసిన అప్పులు తీర్చలేక, మరో పంట వేసేందుకు చేతిలో పైసల్లేక అన్నదాతలు తీవ్రంగా సతమతమవుతున్నారు. రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభానికి తెరదించేందుకు తక్షణమే రూ.5వేల కోట్ల విలువైన నోట్లను పంపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికశాఖమంత్రి అరుణ్‌జైట్లీకి లేఖ రాశారు. పెద్దనోట్లతోపాటు చిన్న నోట్లు కూడా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ లేఖ ప్రతులను ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్‌పటేల్, ప్రాంతీయ అధికారి సుబ్రహ్మణ్యంలకు పంపించారు.

## రూ.40కోట్లతో హజ్ హౌస్ నిర్మాణాలు : షరీఫ్



**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** రాష్ట్రంలో రూ.40 కోట్లతో హజ్ హౌస్‌ల నిర్మాణం చేపడుతున్నామని హజ్‌కమిటి డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ వెల్లడించారు. చంద్రబాబు ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. డొంకరోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రం నుంచి అత్యధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పవిత్రమైన హజ్ యాత్రకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత హజ్ హౌస్ నిర్మాణానికి కడపలో రూ.12 కోట్లు, విజయవాడకు రూ.28 కోట్లు మంజూరు చేశామన్నారు. దుల్హన్ పథకం ద్వారా ప్రతి పేద ప్రతి మైనార్టీ యువతులకు రూ.50 వేలు, మౌజన్, ఇమామ్‌లకు గౌరవ వేతనాలు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ముస్లింలకు రుణాలు అందించారన్నారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.800 కోట్లకు పైగా కేటాయించారని మస్తాన్ షరీఫ్ వివరించారు. ఈ సమావేశంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ షేక్ ఖాదర్‌బుడే, మిరియార్డ్ డైరెక్టర్ చినబాజి, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు.

**మీరూ స్పందించండి**

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి
యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు రాజధాని వార్తలు వేదికగా నిలుస్తుంది.
మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా
వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా
ఈ దిగువ ఉన్న వాట్సాప్ నంబర్లకు పంపించండి.
94406 62699

## వచ్చే నెల్లో చలో పార్లమెంట్ : రఘువీరా



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ కేంద్ర బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆందోళన, నిరసనకు దిగుతున్నారని ప్రజలు ఆగ్రహానికి దర్పణమే ఈ నిరసనలు అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ రఘువీరారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చి 6,7,8,వ తేదీల్లో ఢిల్లీలోనే ఉండి తాడోపేడో తేల్చుకోవాలని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో సహా అందరినీ ఆహ్వానిస్తున్నమని తెలిపారు. ఢిల్లీలో 6,7వ తేదీల్లో దీక్ష చేద్దామని,8వ తేదీన పార్లమెంట్‌ను ముట్టడిద్దామన్నారు. ఇప్పుడు జరగకపోతే మళ్లీ జరగదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పోరాటం సాగించాల్సి ఉందన్నారు. రాజకీయాలు, పార్టీలు వర్గాలకు అతీతంగా అందరం కలిసి వెళదామని పిలుపునిచ్చారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామని అనే నినాదంతో అందరం కూడా ప్రజలను చైతన్యవంతం చేద్దామన్నారు. కాంగ్రెస్ పార్టీగా అధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో ప్రజల భాగస్వామ్యంతో నిరసన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. అలాగే 20 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ డివిజన్ కార్యాలయాల ముందు ఒక రోజు ‘ఆంధ్రుల ఆత్మగౌరవ దీక్ష నిర్వహించాలన్నారు. కేంద్రం ప్రభుత్వం మెడలు వంచే విధంగా మన సత్తా చాటేలా రాష్ట్రంలో ఉన్న జాతీయ రహదారులన్నీ కూడా స్తంభింపజేయాలని పిలుపునిచ్చారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ పాల్గొన్నారు.

## 18న రాజధాని రైతులు సింగపూర్ పయనం

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులను ప్రభుత్వం సింగపూర్ పంపుతోంది. ఇప్పటికే రెండు విడతలుగా రైతులు సింగపూర్ వెళ్లిన విషయం విధితమే మూడో సారి 39 మంది రైతులతో ఈనెల 18న వెళుతున్నట్లు ఏపీ సీఆర్‌డీఏ తుళ్ళూరు సిటీ కార్యాలయం అధికారి బీఎల్ చెన్నకేశవరావు తెలిపారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు సచివాలయం నుంచి ప్రత్యేక బస్సులో హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుంచి సింగపూర్ వెళతారు. ఫిబ్రవరి 23న స్వదేశానికి తిరిగి వస్తారని చెప్పారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి హెరిటేజ్ సెంటర్, మ్యూజియం

- రెండు దశల్లో అభివృద్ధికి రూ. 7.50 కోట్లు
- ప్రణాళికలు రూపొందించిన పర్యాటకశాఖ

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాజధాని అమరావతిలోని అమరావతి హెరిటేజ్ సెంటర్, మ్యూజియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర పర్యాటక ప్రాధికారసంస్థ (ఏపీటీఏ), ఏపీ క్రియేటివిటీ, కల్చర్ కమిషన్, భవానీ ఐలాండ్ టూరిజం కార్పొరేషన్ (బీఐటీసీ) సంయుక్తంగా ప్రణాళికను రూపొందించాయి. రూ. 7.50 కోట్లతో అమరావతి హెరిటేజ్ సెంటర్, మ్యూజియాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరిపాలన ఆమోదం తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. అమరావతి గొప్పతనం, వారసత్వాలు ప్రపంచ దేశాలకు తెలియజేయాలనే అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నారు. పర్యాటకశాఖ తొలి దశలో రూ. 4 కోట్లను ఖర్చు చేయనుండగా, రెండో దశలో రూ. 3.50 కోట్లను చెన్నైలోని ఇండియాన్, బ్రిటీష్ మ్యూజియం నుంచి రుణంగా పొందనుంది. తొలి దశలో మ్యూజియం భవన సముదాయ నిర్మాణంతోపాటు మౌలిక వసతుల కల్పన అమరావతి హెరిటేజ్ టౌన్ గ్యాలరీ ప్రాధాన్యం తెలియజేసేలా హెరిటేజ్ వాక్ తదితర కార్యక్రమాలను చేపట్టేనున్నారు. రెండో దశలో ఇండియాన్,బ్రిటీష్ మ్యూజియాల నుంచి తీసుకోనున్న రుణం రూ. 4.50 కోట్లతో గ్యాలరీలు, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రదర్శనల నిర్వహణతో శిల్పాలను కొనుగోలు చేయనున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టును ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేగాకుండా దీని నిర్వహణ బాధ్యతను భవానీ ఐలాండ్ టూరిజం కార్పొరేషన్ ప్రభుత్వం అప్పగించింది.





అడ్రస్సు : యన్.టి.ఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, వెలగపూడి,గుంటూరు జిల్లా, (అమరావతి సచివాలయ ప్రాంతం)-522503.
E mail : sgtvelagapudi@gmail.com


# రాజధాని వార్తలు
కలం

## పోరాటం అనివార్యం

పార్లమెంటు దేవాలయం లాంటిదని ప్రతి రాజకీయ నాయకుడు చెప్పేదే. అయితే ఆ దేవాలయంలోని రాజ్యాంగం అనే దేవుడిని మాత్రం ఖాతరు చేయరు. ఇది ప్రస్తుతం దేశప్రజలను కలవరపెడుతున్న అంశం. రాజ్యాంగానికి ఎడాపెడా సవరణలు చేసి దాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజలకు సున్నం బొట్లు పెడుతున్నారు. అందుకు తాజా ఉదాహరణే ఆంధ్రప్రదేశ్‌కు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తెలుగు రాష్ట్రాల విభజనకోసం ఇచ్చిన హామీలు. వాటి అమలుకు అప్పటి ప్రతిపక్ష పార్టీ బీజేపీ కూడా పట్టుపట్టిన విషయం తెలిసిందే. అయితే అధికారం చేపట్టగానే ఆ నాయకుల్లో అంతవరకు ఉన్న విశ్వసనీయత, నిజాయతీ, వాగ్దాన నెరవేర్పు పూర్తిగా సన్నగిల్లి ఎప్పటికప్పుడు దాట వేత ధోరణిని ప్రదర్శిస్తున్నారు. రాజకీయ నాయకులకు ఉండవలసిన విజ్ఞత వారిలో పూర్తిగా లోపించి, అవకాశవాద రాజకీయాలతో ప్రజలను ఆవేదనకు గురిచేస్తున్నారు. విభజన చేసిన పార్టీ, విభజన తర్వాత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీలు చట్టసభల సాక్షిగా ఇచ్చిన హామీలు కూడా నెరవేరకపోవడం దారుణం. ఈ పరిస్థితుల్లో కేంద్రంపై పోరాటం నవ్యాంధ్ర ప్రజలకు అనివార్యం. పోరాడి ఇచ్చిన హామీలు నెరవేర్చుకోనట్లయితే తర్వాత వచ్చే మరొక పార్టీ కూడా ఇంతే చేస్తుంది అందుకే అంటారు అడగందే అమ్మయినా పెట్టదని ఇక చర్మదళసరి రోగంతో బాధపడుతున్న ప్రభుత్వాల మెడలు వంచాలంటే ప్రజలే ఉద్యమించి సాధించాల్సిన అవసరం ఉంది. నిజానికి ఇది చేయాల్సింది అధికారపార్టీ అయితే ప్రశ్నించడానికి కూడా అది భయపడటంతో ప్రజలు తమ భవిష్యత్ కోసం వారే ఉద్యమించాల్సి రావడం దౌర్భాగ్యం. తమ పక్షాన పనిచేస్తారని రాజకీయనాయకులను ఓట్లేసి గెలిపిస్తే వారి వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించుకోవడమే తప్ప ప్రజలను పట్టించుకున్న పాపాన పోవడంలేదు.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పొందుపరచినా, పరచకపోయినా వాటిని పార్లమెంటులో ప్రకటించారు కాబట్టి వాటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రస్తుతం అత్యున్నత పదవులు అనుభవిస్తున్నవారిదే. అయితే రంగులు మర్చుతున్న రాజకీయ నాయకులు వాటిని ఎప్పుడో తుంగలో తొక్కేసారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కు జరిగినట్లుగా ముందుముందు ఏ రాష్ట్రానికి జరగకూడదంటే ఖచ్చితంగా దేశంలోని రాష్ట్రాలన్నింటికీ ప్రస్తుత పరిస్థితులను వివరించి ఏకతాటిపైకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో రాజకీయ నాయకులు మభ్యపెట్టేందుకే అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో సామాజిక కార్యకర్తలే ఈ బృహత్తర బాధ్యతను బుజాలపై వేసుకొని ప్రజా బలంతో వీటిపై ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

గుంటూరు పార్లమెంటు సభ్యుడు గల్లా జయదేవ్ పార్లమెంటులో అధికార బీజేపీని పార్లమెంటులో నిలదీయడం ఆనందించ దగిందే అయినా ఇంత లేటు చేయడం సమంజసం అనిపించుకోదు. సీపీఐ ఇచ్చిన బంద్‌తో ప్రజలు, విద్యాసంస్థలు అనేక వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయడడంతో ప్రజల ఆగ్రహావేశాలను గ్రహించి న రాజకీ పార్టీలు ఆమాత్రం ప్రశ్నించారని గుర్తుంచుకోవాలి. అయితే ఆలూలేదు చూలూ లేదు కొడుకుపేరు రామలింగం అన్నట్లు సదరు ఎంపీ ప్రశ్నించడంతో బీజేపీ ఖంగుతిందని, నష్టనివారణ చర్యలు చేపట్టిందని ఒక గ్రూపుకు చెందిన పత్రికలు నానా రకాలైన వంటలను వండి ప్రజలకు వడ్డించింది. అంతేకాదు టీడీపీ సదరు ఎంపీకి సన్మానం కూడా చేశారు. ఇక గుంటూరులో ఆయన కాంస్య విగ్రహాన్ని కూడా నెలకొల్పుతారట. ఇంతకీ ఆయన ఏమన్నా సాధించారా అదీ లేదు. 15 ఏళ్ల ప్రత్యేక హోదా కోసం పార్లమెంటులో, తిరుమల వెంకన్న సాక్షిగా మాట్లాడారని మరొక పెద్దాయనకు ధూం..ధాం..గా సత్కారాలు చేస్తే ఆయన కాస్త రాష్ట్ర ప్రజలకు మొండి చేయి ఇచ్చారు. అంతేకాదు పైకెదికి ప్రజలు ప్రశ్నించడానికి అందకుండా పోయారు..దేశ రాజధాని నుంచి వారంలో నాలుగు రోజులు ఇక్కడికి వచ్చే ఆయనకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంకా శాలువాలు కప్పడం మానలేదు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పల్లవి అందుకుంది కేంద్ర సహకరించకపోతే ఏమిటి మనమే కష్టపడదామని .. ఇంకెంత కష్టపడాలి.. భోగభాగ్యాలు ఒకవైపు.. ఆర్తనాదాలు మరోవైపు.. అంతేకాని బాధ్యతలు గుర్తించి హక్కుగా మనకు రావాల్సినవి నిధులు, ఉద్యోగాలు,పరిశ్రమలు, ప్రాజెక్టులు తీసుకురావడానికి మనసొప్పడంలేదా? 35 వేల ఎకరాలు ఇచ్చి రైతులు, ఉద్యోగాలు లేని నిరుద్యోగులు, అత్యున్నత కేంద్ర విద్యాసంస్థలు లేని రాష్ట్రంలో అగచాట్లు పడుతూ విద్యార్థులు..పరిశ్రమలు లేక కార్మికులు నానా యాతనలు పడుతుంటే అధికార పక్షం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం ప్రజలకు ఆగ్రహం కల్పిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రజా పోరాటం అనివార్యం.




# తిరుపతిలో జియో

- రోజుకు 10లక్షల ఫోన్ల తయారీ
- అనుమతులొస్తే రెండు వారాల్లోనే శంకుస్థాపన
- టెక్నాలజీలో ఏపీ ప్రపంచానికే ఆదర్శనం
- సీఎం చంద్రబాబుతో రిలయెన్స్ అధినేత సుదీర్ఘ భేటీ
- అమరావతి ఆర్టీజీ పనితీరు చూసి ముగ్ధుడైన అంబానీ



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** తిరుపతికి సమీపంలోని శ్రీసిటీకి మరో మెగా కంపెనీ రానుంది. దాదాపు నెలకు 10 లక్షల సెల్‌ఫోన్లు తయారు చేసే సామర్థ్యం గల రిలయన్స్ సెల్‌ఫోన్ తయారీ యూనిట్ ఏర్పాటు కాబోతోంది. ఈవిషయం రిలయెన్స్ ఇండ్రస్టీస్ అధినేత అంబానీ స్వయంగా సీఎం చంద్రబాబుకి చెప్పారు. అంబానీ నేరుగా అమరావతి రాజధాని వెలగపూడి సచివాలయంకు వచ్చారు. సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యి దాదాపు గంటకు పైగా సచివాలయంలో గడిపారు. ఈ సందర్భంగా తొలుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరును ముఖ్యమంత్రి ఆయనకు చూపించారు. ప్రజలకు రియల్ టైమ్‌లో సేవలు అందించే విధంగా ఏర్పాటు చేసిన ఆర్టీజీఎస్ సత్ఫలితాలు ఇస్తోందని, అన్ని ప్రభుత్వం శాఖలను టెక్నాలజీ ద్వారా అనుసంధానం చేసి మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ప్రజాసాధికార సర్వే గురించి వివరంగా తెలిపారు. అది చూసి రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ ఆశ్చర్యచికితులయ్యారు. ప్రపంచంలో ఇలాంటి వ్యవస్థ మరెక్కడా కూడా లేదని తెలిపారు. ఆర్టీజీఎస్ పనితీరు అద్భుతమని కొనియాడారు. తనకు తెలిసి ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి వ్యవస్థ లేదని, ఇది భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శం కావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ సేవలను దేశంలోని మిగిలిన అన్ని రాష్ట్రాలకు అందించి ఆదాయం ఆర్జించాలన్నారు. ఇదో మేథోపరమైన సంపద, ఇతర రాష్ట్రాలకు ఈ సేవలు అందించి దానికి కొంత ఛార్జీలు వసూలు చేయడం తప్పులేదన్నారు. అలా చేయగలిగితే ప్రపంచంలో డేటా సేవలు విక్రయించగలిగిన మొట్టమొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిపోతుందన్నారు. టెలకాం రంగంలో ప్రవేశించడానికి ఒక రకంగా అప్పట్లో ధీరూభాయ్ అంబానీని పురిగొల్పింది. ఒక రకంగా చంద్రబాబు నాయుడేనని చెప్పారు. పెట్రోలు రిఫైనరీ రంగంలోకి అడుగుపెట్టాలని తాను ధీరూభాయ్ అంబానీని రెండు గంటల్లో ఒప్పిస్తే అదే తరహాలో చంద్రబాబు నాయుడు ధీరుభాయ్‌ని టెలీకాం రంగంలో అడుగుపెట్టేలా ఒప్పంచగలిగారన్నారు. అది టెలికాం రంగంలో పెద్ద విప్లవానికి దారి తీసిందన్నారు. తాము ఏపీతో కలిసి పనిచేయాలని ఎంతో ఆసక్తిగా ఉన్నామని అంబానీ తెలపగా, చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రిలయన్స్ తగిన ప్రతిపాదనలతో వస్తే వారికి పూర్తి సహకారం. అందిస్తామన్నారు. ముఖేష్ అంబానీ మాట్లాడుతూ వ్యవసాయం, విద్య, వైద్య రంగాలు దేశానికి పెద్ద సవాలు వంటివని, అందులో ప్రైవేటు పెట్టుబడులకు అవకాశాలివ్వాలన్నారు. వ్యవసాయ రంగంలో రిలయన్స్ పెట్టుబడులు పెడుతుందని, తద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించవచ్చన్నారు. మూడేళ్ల క్రితం చంద్రబాబు నేను కలిశాం. ఆ సమయంలో ఆయన తన పాలనకు సంబంధించి ఒక విజన్ నాకు చెప్పారు. నిజంగా చెబుతున్నా, అది చేసినప్పుడు చూద్దాంలే అనుకున్నా. కానీ ఈరోజు ఇక్కడికి వచ్చి చూశాకా నాకు ఎంతో సంతోషంగా ఉంది. అందరూ కలలు కంటుంటారు. దాన్ని సాకారం చేసుకునేవారు చాలా మంది తక్కువ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రియల్‌టైమ్ గవర్నెన్స్ చాలా అద్భుతంగా ఉంది. ప్రపంచంలో నాకు తెలిసీ ఇలాంటిది ఇకెక్కడా లేదు. నిజానికి మీరు (చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వం) మాకంటే కూడా చాలా ముందున్నారు. అని సీఎంను పొగడ్తలతో ముంచెత్తారు.

**10వేల జీబీ డాటా సామర్థం సాధిస్తాం**

ప్రస్తుతం ప్రపంచాన్ని టెక్నాలజీ నడిపిస్తోందని, అయితే ఇప్పుడు దానికి డేటా ఇంధనంగా మారిందన్నారు. డేటా ఎంత ఎక్కువగా ఉంటే అంత విజయం సాధించినవారమవుతామన్నారు. ఏపీ ప్రభుత్వం ఆధార్‌తో పాటు కుటుంబానికి కూడా ఆధార్ తరహా గుర్తింపు ఇస్తూ డేటాను సేకరించి, దాన్ని అన్ని ప్రభుత్వ విభాగాలతో అనుసంధానం చేసి సత్ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుతం మన దేశంలో నెలకు 30 గిగా బైట్ల డేటా మాత్రమే వినియోగమవుతోందన్నారు. రిలయన్స్ ఈ రంగంలో మరింత కృషి చేస్తోందని 10 వేల గిగా బైట్ల సామర్థ్యం సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. 95 శాతం డేటా ఇంటిగ్రిటీ చేయగలిగితే వ్యాపారం చేయడానికి మరింత అవకాశాలుంటాయని తెలిపారు.

ఈస్టోనియానే అనుకున్నా సుపరిపాలన రంగంలో ప్రపంచంలో అతి చిన్న దేశం ఈస్టోనియా అందరికీ ఆదర్శమని తాను ఇన్నాళ్లూ అనుకున్నానని తెలిపారు. అయితే ఇప్పుడు ఏపీ చేస్తున్న సాంకేతిక సుపరిపాలన చూస్తుంటే ఇక్కడ నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని అనిపిస్తోందన్నారు. ఈస్టోనియా ప్రభుత్వ ప్రతినిధి బృందం ముంబయిలోని రిలయన్స్ వద్ద పరిశోధన చేస్తోందని, వారిని కూడా ఇక్కడి రియల్ టైమ్ గవర్నెన్స్‌కు పంపి దీన్ని ఒకసారి అధ్యయనం చేసి రమ్మని చెబుతానని ముఖేష్ అంబాని అన్నారు. ప్రస్తుతం చాలా మంది ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నారని, నిజానికి ఒక వ్యాపారం వేత్తగానే కాకుండా వ్యక్తిగతంగా చెబుతున్నా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుకోవడం మూర్ఖత్వమని, నా ఉద్దేశం ప్రకారం ఈజ్ ఆఫ్ లివింగ్, ఆజ్ ఆఫ్ ఆపర్చునిటీస్ వల్లే వృద్ధి సాధించగలుగుతామని చెప్పారు. ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను ఆ దిశగా తీసుకెళుతోందని, అలాగే ప్రజల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శులు సతీష్ చందర్, రాజమౌళి, డీజీపీ మాలకొండయ్య, పరిశ్రమల కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్, ఆర్టీజీఎస్ ఈసీఓ ఎ.బాబు, డైరెక్టర్ బాలాజీ, ఈ -ప్రగతి సీఈఓ బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబు ఇంట్లో విందు**

సచివాలయంలో ఆర్టీజీ పరిశీలన, సీఎంతో భేటీ అనంతరం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో చంద్రబాబు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అంబానీ పాల్గొన్నారు. అనంతరం 10 గంటలకు నేరుగా హెలికాఫ్టర్‌లో గన్నవరం విమానాశ్రయం చేరుకొని ముంబయి వెళ్లారు.

## పునరావాస కాలనీలో వసతుల కల్పన




**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాజధాని ప్రాంతం, తుళ్ళూరు మండలంలోని రాయపూడిలో సీడ్‌యాక్సెస్ రోడ్డు నిర్మాణం కారణంగా ఇళ్ళు కోల్పోయే నిర్వాసితులకు ప్రభుత్వం పునరావాసకాలనీని నిర్మిస్తోంది. కాలనీలో తాగునీరు, విద్యుత్, రోడ్డు డ్రైనేజీ తదితర మౌలిక వసతులను కల్పిస్తోంది. కాలనీలో నీర్మించిన రోడ్ల పక్కన పచ్చనిచెట్లను నాటారు. కాలనీకి 'ప్రగతి నగర్' పేరుతో ఆర్చి ఏర్పాటు చేయడం జరిగింది. రాజధానిలో రైతులకు కేటాయించిన ప్లాట్ల అభివృద్ధికి ఏమాత్రం తగ్గకుండా పునరావాస కాలనీలకు ఆధునిక హంగులు కల్పిస్తామని ప్రభుత్వం చెబుతోంది. సీడ్‌యాక్సెస్‌రోడ్డు నిర్మాణం ఇప్పటికే విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన ఉన్న కాలనీ వరకు వచ్చింది. ఇళ్ళు అడ్డుగా ఉండడంతో వాటిని తొలగించి రోడ్డు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్ళాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందు కోసం రోడ్డు నిర్మాణం కారణంగా ప్రభావిత మవుతున్న 66 కుటుంబాలకు ఇప్పటికే పరిహారం అందజేసింది. సాధ్యమైనంత తొందరగా ఇళ్ళను తొలగించి సీడ్‌యాక్సెస్ రోడ్డు పనులను కొనసాగించాలని ప్రభుత్వం ఆదుర్దాగా ఉంది. ఇళ్ళుఖాళీ చేసి గృహనిర్మాణానికి ఇచ్చిన సొమ్ముతో అద్దెకు ఉండడమో, లేదా కేటాయించిన స్థలంలో తక్షణమే ఇళ్ళు నిర్మించుకోవడమో చేయాల్సిన ఆగత్యం నిర్వాసితులపై పడింది.దీంతో నిర్వాసితులు సంకటస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు ఇప్పటికిప్పుడు ఇళ్ళు ఖాళీచేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తటపటాయిస్తున్నారు.

## ఈ జవానుకు నిండు నూరేళ్లు

**జమ్ముకాశ్మీర్ :** జమ్ముకాశ్మీర్‌లోని సాంబలో మాజీ జవాను రుమాల్ సింగ్, తన వందో పుట్టిన రోజును కుటీంబికులు, స్నేహితుల మధ్య ఘనంగా జరుపుకున్నాడు. ఊరంతా వచ్చి ఆయన్ను ఆశీర్వదించింది. ఆయన మనువళ్లు, మునిమనవళ్లతో కలిసి 3 కేకులను కట్ చేశారు ఆయన కొడుకులు కోడళ్లు, కూతుళ్లతో కలిపి 30 మంది కుటుంబ సభ్యులు ఉన్నారు. అందరికంటే చిన్నదైన మునిమనవరాలు అంబికా మరో వందేళ్లు జీవించాలని శుభాకాంక్షలు తెలిపారన్నారు. 1958లో మిలటరీ నుంచి రిటైరైన రుమాల్ తన ఆరోగ్య రహస్యాన్ని వెల్లడిస్తూ ఎల్లప్పుడు కష్టపడుతుండటం వల్లనే 100వ పుట్టిన రోజును ఆనందంగా జరుపుకోగలిగానన్నారు.

## ఆలయానికి ముస్లిం పొలం దానం

**న్యూఢిల్లీ :** కేరళలో మతసామరస్యతకు మార్గదర్శిగా ఓ ముస్లిం నిలిచాడు. తనకు గల కొంత భూమిని ఆలయం వద్ద కొనేరుగా ఉచితంగా అందజేశాడు. భిన్న మతాలున్న మన సమాజంలో ఆ మతాల ప్రజల మధ్య శాంతి, సామరస్యాలు కొనసాగాలంటే అందుకు అందరి కృషి, సాయం అవసరం, కేరళలోని మల్లప్పురం జిల్లా చంతన్ గొట్టుపురం గ్రామంలో కుందాడ శివాలయం ఉంది. ఆ శివాలయానికి అవసరమైన కోనేరు లేదు. ఆలయానికి కోనేరు తవ్వేంత స్థలం లేదు. పక్కనే నంబియార్తోడి ఆలీ ముస్లింకు 4.7 ఎకరాల పోలం ఉంది. అందులో కోనేరులాగా ఉపయోగపడే చిన్నకుంట ఉంది. దాన్ని కొనేందుకు అడగాలని శివాలయం కమిటీ నిర్ణయించింది.

## నేడు ఉచిత వైద్య పరీక్షలు

**రాజధాని ప్రతినిధి,** రాయపూడి : రాజధాని ప్రాంత ప్రజకోసం ప్రముఖ ఇండో-బ్రిటీష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డా. గౌతం చౌరది కంకణాల ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. షుగర్,బీపీ, ఎముకలు, జాయింట్లు, ఇఎన్‌టీ, గైనకాలజి,జనరల్ మెడిసిన్, ఫిజియోథెరపీకి సంబంధించిన అన్ని వ్యాధులపై పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. మందడంలో మహిమ చర్చిరోడ్డులోని ముప్పవరపు సురేష్ స్థలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చౌదరి కోరారు.

## నిజాలు బయటపెడితే మీ పరిస్థితేంటి?

**న్యూఢిల్లీ :** తాము నిజాలు బయట పెడితే మీకు కష్టాలు ఎదురవుతాయని టీడీపీ, వైకాపా, కాంగ్రెస్‌లను బీజేపీ నేతలు హెచ్చరించారు. ప్రత్యేక హోదా అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు ఒక అస్త్రంగా వాడుకుంటున్నాయని న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరశింహారావు, హరిబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక హోదా ఇచ్చేస్తే ఇక మిగతా నిధులు ఏమీ అడగకుండా ఉంటారా అని ప్రశ్నించారు. ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం రాజకీయ పార్టీలు చేస్తున్నాయే తప్ప వేరే ప్రయోజనం లేదన్నారు. ఏడు జిల్లాలకు సెప్టెంబరు 30,2016న సీబీడీటీ వెనుకబడిన జిల్లాలకు రాయితీలు ఇస్తూ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. టీడీపీ ఎంపీలు, వైకాపా ఎంపీలు టాక్స్ రాయితీలు ఉపయోగించుకుని ఏ కంపెనీలు తీసుకువచ్చారని ప్రశ్నించారు. విశాఖ రైల్వే జోన్‌పై కేంద్రం నుంచి త్వరలో ఒక ప్రకటన వెలువడుతుందని బీజేపీ ఎంపీ హరిబాబు స్పష్టం చేశారు.

**రాజకీయపార్టీలకు బీజేపీ బెదిరింపు ..**

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడంతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోందనే చెప్పారు. ఏపీకి కేంద్ర సాయంపై మరో 18 పేజీల నోట్ ఢిల్లీలో విడుదల చేశారు. పవన్‌కల్యాణ్ ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీపై తమకు నమ్మకం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, వైకాపా ఎంపీల రాజీనామా అంశాన్ని అధిష్ఠానమే చూసుకుంటుందన్నారు. ఏపీ విభజనచట్టం 2014 అమలు చేయడంలో కేంద్రం చిత్తశుద్ధితో పని చేస్తోందని,10 ఏళ్ళ లోపు ఏపీ చట్టం 2014 అమలు చేయాలని ఉన్నప్పటికీ కేంద్రం మాత్రం నాలుగేళ్లలో ఏపీ అభివృద్ధికి కృషి చేసిందన్నారు. ఏపీ విభజన చట్టం 2014లో ఆరు అంశాలను పరిశీలించాలని కేంద్రం సూచించిందని, ఏపీ అభివృద్ధికి కేంద్రం కృషి చేస్తోందని ఆయన చెప్పారు. కేంద్రం రాష్ట్రానికి ఏమి ఇచ్చిందో యదార్థంగా ఒప్పుకొవాలని, ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఏపీ సర్కారు కేంద్రంతో సహకరించకుంటే ఏపీ అభివృద్ధి సాధ్యం అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. ఏపీలో అభివృద్ధి సాధ్యమైందంటే.. ఆ ఘనత కేంద్రానిదేనని ఆయన చెప్పారు. కేంద్రం ఏపీకి చేసిన సహాయాన్ని ప్రజలు గుర్తించాలని, టీడీపీ, వైసీపీ ఏం చేస్తాయో చూద్దామని, బీజేపీ రాజకీయంగా అన్ని నిర్ణయాలకు సిద్ధంగా ఉందని హరిబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాలా అదుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బీజేపీ ఏం చేసిందో తాము ప్రజల ముందుకు తీసుకువెళ్లామని పేర్కొన్నారు. ప్రత్యేక హోదాపై బీజేపీ కొత్త రాగం అందుకుంది. ప్రత్యేక హోదా వల్ల దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలు లేవని స్పష్టం చేసింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జీవీఎల్ నరశింహారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. టీడీపీ, వైకాపా, కాంగ్రెస్ చేస్తున్న ఆందోళనలు రాజకీయ ప్రయోజనాలను ఆశించే చేస్తున్నారని స్పష్ట చేశారు.

## మతాలకు అతీతంగా గుప్తా- సత్తార్‌ల బంధం

**అహ్మదాబాద్ :** దేశంలో మతాలు- కులాల కుంపట్లతో ఒకవైపు మారణకాండ జరుగుతుండగా, గుజరాత్‌లో సంయుక్త వ్యాపారాలు చేస్తూ దేశానికి ఆదర్శంగా ఉంటున్న రెండు విభిన్న మతాలకు చెందిన స్నేహ జీవితం వెలుగులోకి వచ్చింది. 40 ఏళ్ల నుంచి రాధేశ్యాం లజ్జారాం గుప్తా- బెహ్లిం మొహ్మద్ ఇక్బాల్ సత్తర్‌లు వ్యాపార భాగస్వాములుగా ఉంటూ అహ్మదాబాద్‌లోని సరస్‌పూర్ ప్రాంతంలో 'గుప్తా రక్షా బంధన్' పేరుతో పండుగలకు అలంకరణ వస్తువులు అమ్ముతున్నారు. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న వీరు ఒకరి మతానికి మరొకరు గౌరవాన్ని ఇచ్చుకుంటూ పండుగలు జరుపుకుంటున్నారు. మా ఇద్దరి మధ్య డబ్బు, లేదా మతాలకు సంబంధించిన గొడవలు ఇన్నేళ్ల నుంచి ఎప్పుడూ రాలేదని వారు చెప్పుకొచ్చారు. రెండు మతాలకు సంబంధించిన ఆలయాలకు కూడా ఇద్దరం కలిసే వెళతామని, అలానే అజ్మీర్ దర్గా, మహాకాలేశ్వర్ ఆలయాలను సందర్శించామని, ఒకరికి ఒకరు ఎప్పుడు బాసటగా నిలుస్తామని వారిరువునూ వెల్లడించారు.

## రాజ్యసభకు రిలయన్స్ ప్రతినిధి ?

మార్చి నెలలో ఏపీ రాజకీయాలు రంగులు మారనున్నాయి. ఒకవైపు రాజీనామాల మరోవైపు రాజ్యసభ ఎన్నికలు పొలిటికల్ హీట్ పెంచే చాన్స్‌లే ఎక్కువగా ఉన్నాయి. ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న చిరంజీవి, రేణుకా చౌదరి, దేవేందర్ గౌడ్‌లు ఏప్రిల్‌లో పదవి విరమణ చేయనున్నారు. సీఎం రమేష్ తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా ఆయన రాజ్యసభ కాలపరిమితి కూడా ఏప్రిల్ లోనే ముగియనుంది. ఏపీలో మూడు స్థానాలకు మార్చి చివరివారంలో ఎన్నికలు జరుగుతాయి. టీడీపీ నుంచి ఈ సారి పెద్దల సభకు వెళ్లాలని చాలా మంది ఎదురుచూస్తున్నారు.సీఎం రమేష్, కంభంపాటి రామ్మోహన్‌రావుతో పాటు జూపూడి ప్రభాకర్, వర్ల రామయ్య తదితరులు రాజ్యసభ సీటు ఆశిస్తున్నారు. ఇటు సీనియర్ మంత్రి యనమల రామకృష్ణుడిని పెద్దలసభకు పంపాలని లోకేష్ ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే మొన్న అమరావతికి వచ్చిన రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ వచ్చిపోయిన తర్వాత టీడీపీ రాజ్యసభ రేసులో కొత్త పేరు తెరపైకి వచ్చింది. రిలయన్స్ ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలు చక్కబెడుతున్న మాధవరావుకి ఈ సారి రాజ్యసభ టికెట్ ఇవ్వాలని ముఖేష్ అంబానీ సిఫార్స్ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.చంద్రబాబుకి ముఖేష్‌కి ఉన్న సన్నిహిత సంబంధాలు అందరికీ తెలిసినవే. దీంతో రిలయన్స్ మాధవ్‌కు ఒక సీటు పోతే ఇంకొక సీటు మాత్రమే మిగులుతుంది. దీంతో ఆ ఒక్క సీటు ఎవరికి దక్కుతుందో అని తెలుగు తమ్ముళ్లు తెగ టెన్షన్ పడుతున్నారు.

## 5నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్న ర్యాంకింగులను పరిగణనలోకి తీసుకుని మెరుగుపరచు కోవాలని స్పష్టం చేశారు. కాలంచెల్లిన చట్టాలను రద్దు చేసి.. కాలానుగుణంగా సరికొత్త విధానాలు రూపొందిస్తుమని, ఇది మనకు పరీక్షా సమయమని ముఖ్యమంత్రి చెప్పారు. సుస్థిర వృద్ధి, ప్రజల సంతృప్తి అంతిమ లక్ష్యంగా బడ్జెట్ రూపొందాలని మార్గదర్శనం చేశారు. ఎంతమేర నిధులు అవసరమో ప్రభుత్వ శాఖలు అంచనాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల్లో సంస్కరణలు తీసుకొస్తున్నా, కొన్ని శాఖల్లో ఇంకా ఆశించిన పురోగతి కనిపించడం లేదన్నారు విద్యుత్, వ్యవసాయం, జలవనరుల తదితర శాఖలలో తీసుకున్న నిర్ణయాలు సానుకూల ఫలితాలనిచ్చాయని చెప్పారు. ఇదే విషయంలో మనకంటే ముందే సంస్కరణలు తెచ్చిన ఒడిశా రాష్ట్ర విఫలమైందని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఎన్నో పురస్కారాలు దక్కించుకుందని చెప్పారు. జలవనరుల శాఖలో ప్రవేశపెట్టిన విధానాలు, చేపట్టిన కార్యక్రమాలతో భూగర్భజలాలు పెంచగలిగామని, దీంతో వర్షపాతం తక్కువ నమోదైనా వ్యవసాయ విద్యుత్ వినియోగం బాగా తగ్గిందన్నారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

ఇంటర్నేషనల్ బెంచ్ మార్క్ చేరుకోవడానికి కృషి చేస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి సీఐఐ భాగస్వామ్య సదస్సులో దీనిపై ప్రత్యేకంగా ఒక సెషన్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల మేరకు కేంద్రం నుంచి సక్రమంగా సాయం అందడం లేదని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అని వనరులు ఉన్నప్పటికీ వృద్ధిలో మాత్రం వెనుకబడి ఉన్నాయని, సమగ్ర దృష్ట, సరైదృక్పథం లేకపోవడమే ఈ జిల్లాల వెనుకబాటుకు కారణమన్నారు. ఏపీని విజ్ఞాభాండాగారంగా మలచాలనేదే తన లక్ష్యమని, ఇందుకోసం రాజీ పడేది లేదన్నారు ఓడిఎఫ్ తరహాలో రాష్ట్రంలో పీహెచ్‌ఎఫ్ (పాట్ హోల్స్‌ఫ్రీ) కి వెళ్లాలని నిర్దేశించుకున్నట్టు వెల్లడించారు. మార్చి తొలివారంలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభించి 5న గవర్నర్ ప్రసంగం, 8న రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెటుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

## నలుగురమ్మాయిల

# సాహస పర్యటన



బైక్ రైడింగ్ అంటే అబ్బాయిలదే అనుకునే రోజులకు కాలం చెల్లింది. సాహసయాత్రలు చేపట్టడంతో తాముకూడా సమర్థులమేనని నలుగురు అమ్మాయిలు జైభారతి, శిల్పాబాలకృష్ణన్, ఏఎస్‌డీ శాంతి, ప్రియాబహదూర్ చాటిచెప్పారు.

పర్యాటక రంగంలో భారత్ స్థానాన్ని సుస్థిరం చేసేందుకు నలుగురమ్మాయిలు మోటారు సైకిళ్లపై ఈశాన్య ఆసియాదేశాల్లో పర్యటించి తమ సత్తా చాటుకున్నారు. వీరంతా హైదరాబాద్ నుంచి మయన్మార్, థాయిలాండ్‌ల్లో రోడ్డు మార్గంలో పర్యటించారు. జైభారతి, శిల్పాబాలకృష్ణన్, ఏఎస్‌డీ శాంతి, ప్రియాబహదూర్‌లు వారి బైక్‌లకు పనిచెప్పి, గొల్లపూడి నుంచి సితారా సెంటర్, చిట్టినగర్, పంజా సెంటర్, కాలేశ్వరరావు మార్కెట్ నుంచి ప్రకాశం బ్యారేజ్, సీతానగరం చేరుకున్న సమయంలో రాష్ట్ర పర్యాటక రంగ అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. 'రోడ్‌టు మెకాంగ్' కార్యక్రమం ద్వారా వారు ఇప్పటివరకు మయన్మార్, థాయిలాండ్, లావోస్, కాంబోడియా, వియత్నాం, బంగ్లాదేశ్‌ల్లో భారత పర్యాటక రంగం గురించి ప్రచారం జరుపుతూ 16,992 కిమీ బైక్ రైడింగ్ చేశారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను తెలిపేందుకు 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా' పేరుతో భౌగోళిక మార్గాలను వివరిస్తూ భారత ద్వీపకల్పానికి ప్రచారం సాగించారు. ప్రకాశం బ్యారేజ్ టూరిజం బోటింగ్ వద్ద రాష్ట్ర టూరిజం అధికారులు ఎస్వీ లక్ష్మణ్ మూర్తి, ఆర్ మల్లికార్జున్, వారిని శాలువాలతో సత్కరించారు. వీరంతా యునెస్కో ప్రపంచంలోని ఐదుదేశాల్లో 19 యునెస్కో గుర్తింపు పొందిన చారిత్రాత్మక కట్టడాలను దర్శించాలని దేశంలోని 35 యునెస్కో గుర్తింపు పొందిన ప్రాంతాలను విదేశీయులకు పరిచయం చేయాలన్న దృష్టితో ద్విచక్ర వాహనాలతో బయలుదేరారు. వీరు ప్రయాణించే 1,15,000 కిమీ రోడ్డు మార్గాల్లో పర్యాటక శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ పర్యటనకు భారతి నేతృత్వం వహిస్తుండగా, బాలకృష్ణన్ రోడ్డు మార్షల్‌గా శాంతి ఆత్మ రక్షణలో, ప్రియా బహదూర్ సాహస యాత్ర పత్రాలతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారు..

## ఆ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం : రఘువీరారెడ్డి




**విజయవాడ :** రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే సందర్భంలో పార్లమెంటులో ప్రధాన మోదీ చేసిన ప్రసంగం, ఏపీ విభజనపై చేసిన వ్యాఖ్యలపై ఏపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అ మేరకు ప్రధానికి బహిరంగ లేఖ రాసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. 'నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన దార్శనికుడు జవహర్‌లాల్ నెహ్రూ త్యాగాలను అవమానించే విధంగా మీరు చేసిన వ్యాఖ్యలు యావత్ భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, నాటి మహానీయుల త్యాగాలను అవమానించినట్లుగా దేశం భావిస్తోంది. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు తలుపులు వేసి ఆంధ్రప్రదేశ్ విభజన చేసిందని విమర్శించారు. ఏదైనా బిల్లుపై పార్లమెంటులో ఓటింగ్ జరిగినప్పుడు తలుపులు మూస్తారా? లేక తెరుస్తార? సమాధానం చెప్పాలి. తిరుపతి ఎన్నికల సభలో దిల్లీని మించిన రాజధానిని నిర్మించి ఇస్తామని గెలిపించమని కోరారు? లేదా? ఆంధ్రప్రదేశ్ చట్టబద్ధమైన ప్రయోజనాలను నెరవేర్చకుండా రాష్ట్ర ఆత్మగౌరవం గురించి మాట్లాడటం మీ వంచన కాదా? " అని రఘువీరా ప్రశ్నించారు.

## త్వరలో విజయవాడ కమిషనర్‌గా బాషా నియామకం ?

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఓఎస్‌డీగా పనిచేస్తున్న పి.రంజిత్ బాషాకు ఐఏఎస్ హోదా లభించింది. ఆయనతో పాటు మరో నలుగురికి కూడా ఐఏఎస్ హోదా కల్పిస్తూ జీఏడీ పొలిటికల్ కార్యదర్శి ఎన్. శ్రీకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు.రంజిత్ బాషా 2007 గ్రూప్1 బ్యాచ్ అధికారి. ఆర్డీవోగా కడప, గుడివాడల్లో, ఏజేసీగా నెల్లూరులో పనిచేశారు. గతేడాది నుంచి నారా లోకేష్ ఓఎస్‌డీగా వ్యవహరిస్తున్నారు. రంజిత్ బాషాతో పాటు ఎం.వేణుగోపాల్‌రెడ్డి, కె.వెంకటరమణారెడ్డి, ఎస్. ఢిల్లీరావు, ఎన్. ప్రభాకర్‌రెడ్డిలకు ఐఏఎస్ హోదా లభించింది. త్వరలో విజయవాడ కమిషనర్‌గా బాషాను నియమించేందుకు లోకేష్ ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# యథావిధిగానే టెట్...

- సెంటర్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు
- ఇతర రాష్ట్ర సెంటర్ల అభ్యర్థులకు ఆప్షన్ సౌకర్యం



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** టెట్ ను యథావిధిగా ఈ నెల 21 నుంచి మార్చి 3 వరకు నిర్వహిస్తామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సచివాలయంలో ప్రకటించారు. అభ్యర్థులు తమ ఐచ్ఛికంగా సూచించిన సెంటర్లు కాకుండా ఇతర రాష్ట్రాల్లో కేటాయించడం హాల్ టికెట్లలో తప్పులు ఇతర అంశాలపై విద్యాశాఖ అధికారులతో తన చాంబర్ లో సుదీర్ఘంగా సమీక్షించారు. ఇతర రాష్ట్రాల్లో సెంటర్లు కేటాయించడంపై అధికారులపైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని జిల్లాల్లో తక్కువ పరీక్ష కేంద్రాలు, తక్కువ ఆన్ లైన్ కంప్యూటర్ సీటింగ్ కెపాసిటీ వుండటం వల్లే ఇలా జరిగిందని వివరించారు. మొత్తం 4,46,833 మంది అభ్యర్థుల్లో ఇతర రాష్ట్రాల్లో సెంటర్లను కేటాయించిన అభ్యర్థులు 15,605 (3.5 శాతం) మంది ఉన్నారని వీరికి ఇప్పటికే ఆప్షన్ ఇచ్చే సదుపాయం కల్పించామని అధికారులు తెలిపారు. ఇప్పటికే 9,518 (61శాతం) అభ్యర్థులు తిరిగి ఆప్షన్స్ ఇచ్చారని, మరో 6,087 మంది ఆప్షన్స్ ఇచ్చినట్లయితే వారికి కూడా మన రాష్ట్రంలోనే వారి ఆప్షన్స్ ప్రకారం సెంటర్లు కేటాయిస్తామని అధికారులు తెలిపారు. ఆప్షన్స్ తిరిగి ఇచ్చిన అభ్యర్థులకు మార్చి 2న పరీక్ష నిర్వహిస్తారు. 805 మంది అభ్యర్థులకు వారు కోరిన ఆప్షన్స్ ప్రకారం కాకుండా వేరే పరీక్షా కేంద్రాలు కేటాయించడం జరిగింది. వీరికి కూడా తిరిగి ఆప్షన్ కోరుకునే అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ఇక నుంచి ఎలాంటి సమస్య రానీయకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు పూర్తి స్థాయిలో సెంటర్ల పర్యవేక్షణపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఇంత పెద్ద సంఖ్యలో అభ్యర్థులకు ఆన్ లైన్‌లో పరీక్ష నిర్వహిస్తుండటం ఇదే తొలిసారి. ఇది మంచి పరిణామని అయితే ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన అవసరం వుందన్నారు. సెంటర్లలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సెంటర్లలోని కంప్యూటర్లను, బ్యాకప్ పరిశీలించాలని ట్రయల్ రన్ నిర్వహించాలని స్పష్టం చేశారు. దీనిపై నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులు, సంబంధిత ఏజెన్సీల సంయుక్త పర్యవేక్షణలో తనిఖీలు వుంటాయని మంత్రి గంటా తెలిపారు. మొత్తం 4,46,833 పరీక్షకు దరఖాస్తు చేసుకుంటే 3,83,204 (85.76 శాతం) అభ్యర్థులు ఇప్పటివరకు హాల్ టికెట్స్ డౌన్ లోడ్ చేసుకున్నారని తెలిపారు. మొత్తం పరీక్షా కేంద్రాలు 183 కాగా ఇందులో 159 ఏపీలోనూ, మిగతా 24 కేంద్రాలు ఇతర రాష్ట్రాల్లో పరీక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో హైదరాబాద్ (7) బెంగళూరు(10) చెన్నై(7) ఉన్నాయన్నారు. సగటున రోజుకు 52 వేల మంది టెట్ పరీక్ష రాయనున్నారని, ప్రతి సెషన్‌కు 26 వేల మంది అభ్యర్థులు పరీక్ష రాస్తారని మంత్రి గంటా తెలిపారు. కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లో ఇప్పటికే హెల్ప్ డెస్కులు నిర్వహిస్తున్నామని వీటిని అదనంగా మరో రెండు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశామని, సందేశాలు వుంటే ఈ నెంబర్లకు 9505619127, 9505780616, 9505853627, 9885604333, 9701376243లో సంప్రదించ వచ్చని మంత్రి గంటా తెలిపారు.

## కాలమ్

# నీ భక్తి ఎంత?

కాశీ విశ్వనాథుని ఆలయంలో అర్చకుడు లింగాభిషేకం చేస్తున్నాడు. ఇంతలో ఆలయం వెలుపల పెద్ద శబ్దమైంది. పూజారి బయటకు వచ్చి చూడగా. పెద్ద బంగారు పళ్లెం ఒకటి కనిపించింది. వెళ్లి చూడగా.. దానిపై నా భక్తుని కొరకు అని రాసి ఉంది. ఈ బంగారు పళ్లాన్ని విశ్వనాథుడు తన కోసమే పంపాడని పూజారి సంతోషించాడు. పళ్లాన్ని తీసుకుందామని ముట్టుకోగానే... అది మట్టిపాత్రగా మారిపోయింది. విడిచి పెట్టగానే మళ్లీ బంగారు రంగులో మెరిసిపోతూ కనిపించింది. ఈ విషయం ప్రజలందరికీ తెలిసింది.

ఆలయం కిక్కిరిసిపోయింది. ఒక్కో భక్తుడు రావడం... పళ్లాన్ని ముట్టుకోవడం... అది మట్టిపాత్రలా మారిపోవడం... ఇదే తంతు! విషయం కాశీ రాజుకు తెలిసింది. రాజ్యంలో తనకన్నా గొప్ప భక్తుడు లేడంటూ ఆలయానికి వెళ్లాడు. జనులందరూ చూస్తుండగా బంగారు పళ్లాన్ని పట్టుకున్నాడు. అది మట్టిపాత్రగా మారిపోవడమే కాదు.... నలుపు రంగులో కనిపించింది. తానెంత అధముడనో రాజుకు అర్థమైంది. అవమాన భారంతో అక్కడి నుంచి నిష్క్రమించాడు. ఇంతో ఓ పెద్దాయన ఆలయం మెట్లు ఎక్కుతూ లోనికి వస్తున్నాడు. మెట్ల మీద కూర్చున్న బిచ్చగాళ్లను చూసి చలించిపోయాడు. కళ్లు లేని వాళ్లను చూసి కంటతడి పెట్టుకున్నాడు. 'విశ్వనాథా!

ఆ అభాగ్యుడికి చూపు ప్రసాదించు తండ్రి' అని మొరపెట్టుకున్నాడు. మెట్లు ఎక్కడానికి ఇబ్బంది పడుతున్న ఒక కుంటివాడికి సాయం చేశాడు. ఆకలితో అలమటిస్తున్న ఓ ఆడమనిషికి దేవుడి నివేదన కోసం తెచ్చిన రెండు ఫలాలనూ ఇచ్చేశాడు. చివరగా ఆలయంలోకి వచ్చాడు. స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం అయ్యాడు. ఇంతలో పళ్లెం సంగతి తెలిసింది. ఈ వింతేమిటో తెలుసుకుందామని అటువైపు వెళ్లాడు. దూరంగా నిల్చుని చూస్తున్నాడు. తిరిగి వెళ్లిపోబోతోంటే.. ఆలయ పూజారి.. 'ఓ పెద్దయన... నూవ్వూ వచ్చి ముట్టుకో... రోజూ గుడికొస్తావ్‌గా, నీ భక్తి ఏ పాటిదో తెలిసిపోతుంది' అని హేళనగా అన్నాడు. పెద్దయన వెళ్లి పళ్లెం పట్టుకున్నాడు. అది మరింత బంగారు వన్నెల్లో మెరిసిపోతూ కనిపించింది. అందరూ ఆశ్చర్యపోయారు. అర్చనలు, అభిషేకాలు భక్తికి నిదర్శనాలు కాదు.

ఆపన్నులను ఆదుకునే తత్త్వం ఉండటమే నిజమైన భక్తి. అలాంటివారే నిజమైన ఆధ్యాత్మికవాదులు. నా జీవితంలోనివి కష్టాలు కాదు, భగవంతుని వరాలు! నేను శక్తిని అడిగాను భగంతుడు నాకు కష్టాన్ని ఇచ్చి శక్తిని పొందమన్నాడు. నేను సంపదను అడిగాను- భగవంతుడు నాకు మట్టిని ఇచి బంగారం చేసుకోమన్నాడు. నేను ధైర్యాన్ని అడిగాను- భగవంతుడు నాకు ప్రమాదాలు ఇచ్చి ధైర్యం వహించమన్నాడు. నేను వరాలు అడిగాను- భగవంతుడు నాకు అవకాశాలు ఇచ్చాడు. నేను ఆయన ప్రేమను అడిగాను- భగవంతుడు ఆపదల్లో ఉన్నవారి చెంతకు నన్ను పంపించాడు. నేను జ్ఞానాన్ని అడిగాను- భగవంతుడు నాకు సమస్యల్ని ఇచ్చి పరిష్కరించమన్నాడు. నేను పురోగతి అడిగాను- భగవంతుడు నాకు అవరోధాలు కల్పించి సాధించమన్నాడు. నేను లోకానికి మంచి చెయ్యాలని అడిగాను- భగవంతుడు ఇబ్బందులు కల్పించి అధిగమించమన్నాడు. నేను ఆయన్ను మరువకూడదు అని అడిగానుహ-భగవంతుడు బాధలు ఇచ్చి ఆయన్ను గుర్తుంచుకోమన్నాడు. నేను పాపాలు క్షమించమని అడిగాను-భగవంతుడు ధ్యాన సాధన చేసుకోమన్నాడు. అలా జీవితంలో నేను కోరుకున్నదేవీ పొందలేదు- నాకు కావలసిందే నేను పొందాను. చివరకు ఏది జరిగినా నా మంచికే అని అర్థం చేసుకున్నాను. జరిగేది అంతా మన మంచికే. లోకా సమస్తా సుఖినోభవంతు.

## ఏపీ పోలీస్ చట్టం పరిశీలనకు త్రిసభ్య కమిటీ

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** నూతనంగా రూపొందించిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ చట్టం-2017 ముసాయిదా పరిశీలనకు ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. మా రాష్ట్రం- మా డీజీపీ అనే నినాదంతో ఈ ఏడాది ప్రభుత్వం కొత్త పోలీసు చట్టాన్ని రూపొందించింది. నిపుణుల కమిటీ రూపకల్పన చేసిన ఈ ముసాయిదా చట్టాన్ని రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (డీజీపీ) డాక్టర్ ఎం మాలకొండయ్య ఇటీవల ప్రభుత్వానికి పంపించారు.ఈ చట్టాన్ని పరిశీలించి ఆమోదించేందుకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తూ హోంశాఖ ముఖ్య కార్యదర్శి ఏఆర్ అనురాధ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఆర్ అనురాధ కన్వీనర్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సాధారణ పరిపాలనశాఖ (జీఏడీ) పొలిటికల్ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ 15 రోజుల్లో ముసాయిదాను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఏపీ పాలిసెట్-2018 నోటిఫికేషన్ విడుదల

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఏపీ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్ టెస్ట్ (పాలిసెట్-2018) నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరుకు రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ జీవో విడుదల చేశారు. 2017-2018 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నికల్ కళాశాలల్లో ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో సీట్లను పాలిసెట్ ద్వారా భర్తీ చేస్తారు. ఏప్రిల్ 27న రాష్ట్ర వ్యాప్తంగా 41 పరీక్షా కేంద్రాలలో ఎంట్రన్స్ నిర్వహిస్తారు. ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల పరీక్ష కొనసాగుతుంది. ఈ పరీక్షకు రాసేందుకు పదో తరగతి ఉత్తీర్ణతను అర్హతగా నిర్ణయించారు. 10వ తరగతి సిలబస్ ఆధారంగా ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దాదాపు 1లక్షా 50 వేల మంది పాలిసెట్‌కు హాజరవుతారని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖాధికారులు భావిస్తున్నారు.

## రాజధాని నిర్మాణ పనుల పర్యవేక్షణకు డ్రోన్లు



**రాజధాని ప్రతినిధి,అమరావతి :** రాజధాని నిర్మాణ పనులలో వేగం పెంచాలని, చేపట్టిన ప్రతి పనిని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా నిర్మాణ సంస్థలను నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. గృహనిర్మాణం, రహదారులు ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు సకాలానికి పూర్తి చేయడంలో ఎవరైనా విఫలమైతే ఉపేక్షించనని స్పష్టం చేశారు. సచివాలయంలో మధ్యాహ్నం సీఆర్‌డీఏ, ఏడీసీ అధికారులు, సర్వీస్ ప్రొవైడర్లతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ సహకారం తీసుకుని 15 రోజులకు ఒకసారి డ్రోన్లతో తీసిన చిత్రాలను తనకు చూపించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. చేపట్టిన పనులన్నీ అనుకున్న సమయానికి పూర్తి చేస్తేనే పెట్టుబడిదారుల ముందుకు వస్తారని అన్నారు. పనులకు సంబంధించిన యంత్రసామాగ్రి, మెటీరిల్ విషయంలో ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడు తెలియజేయాలని చెప్పారు. పనులు జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ, అమరావతి అభివృద్ధి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## ఏడాది చివరికి రోడ్లు, ఉద్యోగుల ఇళ్ల నిర్మాణాలు పూర్తి...

**జూన్‌లో అన్న క్యాంటీన్లు ప్రారంభం : మంత్రి నారాయణ**



**రాజధాని ప్రతినిధి,అమరావతి :** రాజధాని పరిధిలో చేపట్టిన రోడ్డు సీనరేజ్ విద్యుద్ధీకరణ పనులపై సమీక్ష జరిపాలమని మంత్రి నారాయణ తెలిపారు. సచివాలయంలో ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి పరిధిలో చేపట్టిన రోడ్డు నిర్మాణాలు త్వరితంగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఈస్టు నుంచి వెస్ట్ మధ్య 16 రోడ్లు, సౌత్ నుంచి నార్త్ మధ్య 18 రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఈ 34 మేజర్ రోడ్లకు ఇప్పటికే 24 రోడ్లకు టెండర్లు పిలిచి, పనులను ప్రారంభించామని, నిర్మాణాల తీరును ఇటీవల సీఎం చంద్రబాబు హెలికాప్టర్ ద్వారా పరిశీలించారన్నారన్నారు. రోడ్డు నిర్మాణాలు చేపట్టిన కంపెనీ ఎటువంటి యంత్ర సామాగ్రి వినియోగిస్తున్నదీ సీఆర్డీఏ సమావేశంలో సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారని వివరించారు. వారం రోజుల్లో రోడ్ల నిర్మాణాలపై వివరాలు అందచేసి ఈ ఏడాది చివరి నాటికి రోడ్లకు త్వరలోనే టెండర్లు పిలిచి, పనులు ప్రారంభిస్తామన్నారు. రైతుల నుంచి సేకరించిన భూముల్లో చేపట్టిన రోడ్లు, ఇతర నిర్మాణాలను నిబంధనల కనుగుణంగా జరుగుతున్నాయన్నారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

వాణిజ్య, క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్రదించండి

**9440662699**

### నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్:9440662699

### రెంటల్స్

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9440662699

**మల్కాపురం**
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

### ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) టైలర్స్
ఫోన్ 9440307123

**పి.యల్.సి.బి డెవలపర్స్**
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9676844442

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 1 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను
ఫోన్ : 9440662699

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

### వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

### రెంటల్స్

**విజయవాడ**
విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు ఆఫీసుకు కావలెను
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు
ఫోన్ : 9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 1 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

**రాయపూడి**
రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు
ఫోన్ :9951915347

### షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌టైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

### హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
ఫోన్ : 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు. - మేనేజర్

# నాలుగేళ్లుగా మీరేం ఇచ్చారు ?

దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ఎక్కువ నిధులను కేటాయించామని బీజేపీ బుకాయించడం రాష్ట్ర ప్రజలను అసహనానికి గురి చేస్తోంది. మరీ ముఖ్యంగా విశాఖ ఎంపీ హరిబాబు 27 పేజీల నివేదికను పంపడం సర్వత్రా వివాదాస్పదమవుతోంది. ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా, నాటి కేంద్రమంత్రిగా ఉన్న వెంకయ్యనాయుడు పూటకోమాట చెప్పి, అమలుకు నోచుకోని ప్రకటనలతో మోసం చేస్తారని ప్రత్యేక హోదా సాధనసమితి నాయకులు చలసాని శ్రీనివాస్, వామపక్షాలు విరుచుకుపడుతున్నారు.. త్వరలో ఎన్నికలు జరగనున్న కారణంగా మళ్లీ ఒకసారి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారంటున్నారు.




- కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి 10 ఏళ్ళు ప్రత్యేక హోదా కల్పిస్తామని 2014లో బీజేపీ ఎన్నికల వాగ్దానాలు చేసిందని, దీంతోనే బీజేపీకి 2 ఎంపీ సీట్లు, 4 ఎమ్మెల్యే సీట్లు గెలిచిందని, 44 మాసాలైనప్పటికీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన విషయంపై నోరు మెదపడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా ప్రజలు కూడా వారికి వంత పాడుతున్నారు. రాష్ట్ర విభజన అనంతరం రెవెన్యూ లోటు రూ.16 వేల కోట్లు ఉందని కాగ్ చెప్పగా, ఇప్పటికి కేంద్రం రూ.3,979 కోట్లు మాత్రమే ఇచ్చింది. 2020 నాటికి మరో రూ.22,113 కోట్లు ఇస్తుందని చెబుతుండటం బుకాయించడాన్ని జనం నమ్మడం లేదు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా ఇవ్వలేని నిధులు 2020 నాటికల్లా కేవలం రెండేళ్లలో ఇస్తామనడం వారిలో అనుమానాలను కలుగచేస్తోంది.
- వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.24,350 కోట్ల ప్రతిపాదనలు పంపగా కేంద్రం కేవలం జిల్లాకు ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున మూడేళ్ళలో రూ.1050 కోట్లు మాత్రమే విదిలించడం రాష్ట్రంపై ఎంత ప్రేమ ఉందో తెలిపే విషయమే. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి 2019 నాటికి పూర్తిచేస్తామంటూ ఈ ఏడాది బడ్జెట్‌లో పోలవరానికి ఎందుకు నిధులు కేటాయించలేదని వాపోతున్నారు. నిర్వాసితుల పునరావాసాలకు
- రూ.33 వేల కోట్లు చెల్లించాల్సి ఉండగా, దీనిపై పెదవి విప్పడం లేదు. కేంద్ర రైల్వేమంత్రి సురేష్‌ప్రభు

## ప్రశ్నలు కురిపిస్తున్న ప్రజలు

రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికైనా విశాఖకు ప్రత్యేక రైల్వేజోన్ లేదు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ,కేంద్రీయ విద్యాసంస్థలు ఏర్పాటు, అమరావతిలో రాజధాని నిర్మాణం, రాజ్‌భవన్, హైకోర్టు, ఇతర మౌలిక వసతులకు నిధులు విదల్చని ప్రధాని మోడీ ప్రారంభోత్సవానికి ముంతడు మట్టి, చెంబుడు నీళ్లు ఇచ్చారని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు.

- ప్రకాశంజిల్లా దుగ్గిరాజుపట్నం లేదా రామాయపట్నంలో కొత్త సీపోర్టు, చెన్నై–వైజాగ్ కారిడార్, అనంతపురం జిల్లాను చేర్చి చెన్నై–బెంగళూరు కారిడార్ ఏర్పాటు, పరిశ్రమల ఏర్పాటు చేసేవారికి రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పిస్తామన్న కేంద్రం మొండిచేయి ఇచ్చి తమను ఆర్థికంగా దెబ్బతీశారని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. కేంద్ర మంత్రి అరుణ్‌జైట్లీ పార్లమెంటులో మాట్లాడుతూ ఏపీ విభజన హామీల అమలు విషయమై ఆయా శాఖలతో చర్చలు జరుపుతున్నాము అని అనడంలోనే రాష్ట్రాన్ని విడదీయటంలో ఉన్న తొందర హామీలను అమలు చేయడంలో లేదని అర్థమవుతోంది. దీన్ని రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న ద్రోహంగానే ప్రజలు గుర్తిస్తున్నారు.

– బోస్

## హాకీ టీం స్పాన్సర్‌గా ఒడిశా

### చరిత్రలో ప్రభుత్వం స్పాన్సర్‌గా చేయడం ఇదే ప్రథమం




**భువనేశ్వర్ :** జాతీయస్థాయి పురుషుల, మహిళల హాకీ టీంకు తమ ప్రభుత్వం ఐదేళ్లపాటు స్పాన్సర్‌గా ఉంటుందని ఒడిశా ప్రభుత్వం ప్రకటించింది. జాతీయ స్థాయి హాకీ టీంను ఓ ప్రభుత్వం స్పాన్సర్ చేయడం ఇదే ప్రథమం. దీనికి సంబంధించి రాష్ట్ర చరిత్రను ప్రతిబింబించేలా ఉండే లోగోలు ఉన్న పురుషుల, మహిళల జర్సీలను ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలో జరగ్గా టీమిండియా ప్లేయర్లు, ఎఫ్ఐహెచ్, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేంద్ర ధారువ్ బాత్రా, హాకీ దిగ్గజాల దిలీప్ టిర్కే, ధన్‌రాజ్ పిళ్లై, విరేన్ రాస్క్విన్హా పాల్గొన్నారు. 'ఇండియన్ హాకీ టీంతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. ఒడిశాలో హాకీ అంటే ఆట కన్నా ఎక్కువ. మా జీవితంలో ఓ భాగం. గిరిజన తండాల్లో చిన్నారులు హాకీ కర్రలు పట్టుకుని నడుస్తుంటారు. అని పట్నాయక్ తెలిపారు. భారత హాకీ చరిత్రలో ఒడిశా చరిత్ర సృష్టిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రభుత్వం తన పరిధిలో ఓ ఆటను ఈ విధంగా ప్రమోట్ చేయడం ఇప్పటి వరకూ ఎక్కడా జరగలేదు. ఇది జాతికి ఒడిశా ప్రభుత్వం ఇస్తున్న కానుక అని తెలిపారు. ఈ సందర్భంగా హాకీ ఇండియా ప్రెసిడెంట్ మరియమ్మ కోషి మాట్లాడుతూ 'భారత హాకీని కొత్తపుంతలు తొక్కిస్తామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నా. 2018 హాకీ వరల్డ్ కప్‌తో మరో కొత్త అధ్యాయం మొదలవుతుంది. ఒడిశా. ప్రభుత్వంతో కలిసి పనిచేయడం మాకు మరింత గౌరవం' అని పేర్కొన్నారు.

## సాహిత్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి : అవార్డు గ్రహీత దేవీప్రియ



**ఢిల్లీ :** తెలుగు సాహిత్యాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత దేవీప్రియ తెలిపారు. సాహిత్యాన్ని రాజకీయాలకు సంబంధం లేని అంశంగా పరిగణించాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన విజ్ఞప్తిచేశారు. రెండు ప్రభుత్వాలూ సాహిత్యం పట్ల సానుకూల దృక్పథం ఉన్నవేనన్నారు. పిల్లలకు మాతృభాషలో చదువుకునే అవకాశాలు కల్పించాలని, అది కూడా కుటుంబం నుంచే ప్రారంభం కావాలని ఆయన ఆక్షాంక్షించారు. దిల్లీలో సాహిత్య అకాడమీ అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ కాంబర్ చేతుల మీదుగా సాహిత్య అకాడమీ–2017 ఆవార్డునందుకొన్న అనంతరం దేవీప్రియ మీడియాతో మాట్లాడారు. 'గాలి రంగు' సంకలనానికి అవార్డు రావడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ' కేంద్రసాహిత్య అకాడమీకి దక్షిణాది రాష్ట్రాల కవులు, రచయితలు, విమర్శకులు దూరంగా ఉంటున్నారు. ఉత్తరాది ప్రభావం ఎక్కువగా ఉండటం కూడా ఒక కారణం కావచ్చు ఈ పరిస్థితులు మారాలి. ఏపీ తెలంగాణల్లో అకాడమీ కార్యక్రమాలు పెరగాలి. ఇవన్నీ త్వరలోనే జరుగుతాయని ఆక్షాంక్షిస్తున్నా' అన్నారు. తెలుగు వ్యక్తి శ్రీనివాసరావు కేంద్రసాహిత్య అకాడమీకి పూర్తిస్థాయి కార్యదర్శిగా అయినప్పటి నుంచి తెలుగు సాహిత్యం పురోగమన దిశగా వెళు తొందన్నారు.

## ఈ మీటింగ్ వెనుక మతలబ్ ఏమిటో...

**దేశంలో నెంబర్ వన్‌గా కొనసాగుతూ, ఆసియాదేశాల్లో అపరకుబేరుడిగా ప్రసిద్ధి చెందిన ముఖేష్ అంబానీ సెలవురోజు (మహాశివరాత్రి)న సచివాలయానికి వెళ్లి, ముఖ్యమంత్రి చంద్రబాబు, కుమారుడు, పంచాయతీశాఖ మంత్రి లోకేష్, మాత్రమే సమావేశమవ్వడం ఆసక్తిగా మారింది.**



దేశంలోని నాలుగు తరాల అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలను వెనక్కితోసి దేశంలో నెంబర్ వన్‌గా కొనసాగుతూ, ఆసియాదేశాల్లో అపరకుబేరుడిగా ప్రసిద్ధి చెందిన ముఖేష్ అంబానీ సెలవురోజు (మహాశివరాత్రి)న సచివాలయానికి వెళ్లి, ముఖ్యమంత్రి చంద్రబాబు, కుమారుడు, మంత్రి లోకేష్, మాత్రమే సమావేశమవ్వడం ఆసక్తిగా మారింది. ఆపై గంట పైగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి ఇంటిలో గడిపి భోజనం చేసి, మంతనాలు జరిపి వెళ్లడం ఆయన గురించి పూర్తిగా తెలిసిన వారందరికీ కలవరం కలిగిస్తోంది.

ముఖేష్ అంబానీ తండ్రి ధీరూభాయ్ అంబానీ వ్యాపారంలోకి రాక ముందు దేశంలోని పారిశ్రామిక వేత్తలంతా పార్టీ నిధులు ఇచ్చి ప్రభుత్వాలు తమకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకోకుండా చూసుకునే వారు. అయితే అంబానీల రాకతో ఆ పరిస్థితి మారిపోయింది. ప్రజా వ్యతిరేకత ఎటు వుందో చూసుకుంటూ రాజకీయపార్టీలను తమ గుప్పెట్లో ఉంచుకొని దేశ రాజకీయాలను శాసిస్తూ, తన వ్యాపారాన్ని ఎవరూ ఊహించనంత వేగంగా విస్తరిస్తున్నారు. దీనిలో విలువలు, తోటి పారిశ్రామిక వేత్తలు అంటూ ఎలాంటి సంకోచాలు పెట్టుకోలేదు. ఆయన దెబ్బకు ఎలాంటి పారిశ్రామిక వేత్తలు, రాజకీయనాయకులు చివరకు తమ్ముడు అనిల్ అంబానీ అయినా గిలగిలలాడాల్సిందే అని ఆయన గురించి తెలిసిన వారు చెప్పేమాట.

1970 వరకు ముంబైలో ఒక మధ్యతరగతి ప్రాంతంలో రెండు బెడ్‌రూములు ఉన్న ఇంటిలో ఉన్న ఆయన తర్వాత ధనికుల ప్రాంతానికి చేరుకున్నారు. ఆపై ఆయన సొంతంగా కట్టించుకున్న ఇల్లు ప్రపంచంలోనే అతిఖరీదయినదిగా గుర్తింపు తెచ్చుకుంది. ఆయన వ్యాపారకాంక్ష దేశం అంతటా అక్టోపస్‌లా చుట్టేస్తుందనడంలో సందేహంలేదు. నకిలీ షేర్లు, చట్టవ్యతిరేకమైన కంపెనీ లాభాలు, యూటీఐ ఇన్సూరెన్స్ కంపెనీతో చెట్టపట్టాల్ వేసి దానిని దారుణంగా దెబ్బతీయటం, ప్రైవేట్ టెలికం సర్వీస్‌లో ఏకఛత్రాధిపత్యం నెరపుతూ మిగతా వ్యాపారులను దెబ్బకొట్టడం, బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ (బీఎస్ఎఫ్) బోల్తా కొట్టించడం, ఆర్థిక

**రిలయన్స్ లాభాలకు మూలం రాజకీయ అవినీతేనని ఆర్థిక,సామాజిక,రాజనీతి శాస్త్రవేత్తలు ఘంటా బజాయించి మరీ చెబుతుంటారు.**

అవకతవకలకు పాల్పడటం, రాజకీయాలను తన వ్యాపార విస్తరకోసం విస్తృతంగా వాడుకోవడం వారికే చెల్లిందని ప్రత్యర్థులు చెబుతుంటారు. సత్యం కంప్యూటర్స్, సహారా కంపెనీలా వారి ఆర్థిక అవకతవకలు బయటపడవని, విజయ్‌మాల్యా కేవలం 9 వేల కోట్లతో పరారీ అయినా, దాదాపు 2 లక్షలు కోట్లు బ్యాంకుల నుంచి రుణాలు పొంది దర్జాగా దేశాన్ని శాసిస్తున్న వ్యక్తి ముఖేష్ అని ఆయన వ్యతిరేక పారిశ్రామిక వేత్తల కథనం.

అన్నింటికీ మించి జాతీయ సంపదను సొంతం చేసుకొని పెత్తనం చేస్తుంటారని వామపక్షాలు అరిచి గోలచేస్తాయి. మరీ ముఖ్యంగా ఆయన కృష్ణాగోదావరి బేసిన్ డీ6లో గ్యాస్‌నిక్షేపాలను ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ నేచరల్ గ్యాస్ కార్పొరేషన్ గుర్తించగా, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు కాగితం, కలం లేకుండా ఈయనకు కట్టబెట్టిన విషయం ప్రజలు, ప్రతిపక్షాలు ఇంకా మర్చిపోలేదు. జాతికి చెందాల్సిన వనరులకు స్థానికంగా ఖర్చుపెట్టకుండా,రూపాయి చెల్లించ కుండా గ్యాస్ తరలించడాన్ని 2012లో ప్రస్తుత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ప్రముఖ లాయర్ ప్రశాంత్ భూషణ్‌లు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అప్పట్లో వీరి ఆగడాలపై 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' అరుణ్‌శౌరీ (తర్వాత స్నేహం కుదిరింది), 'మింట్ 'కాలమిస్టు సందీపన్ దెబ్‌లతోపాటు అవుట్ లుక్ ఇంకా ఇండియన్ డిఫెన్స్ ఫోరం (ఐడీఎఫ్) మ్యాగజైన్లలో వారి ఆర్థిక అవకతవకలపై అనేక మంది కథనాలు వెలువరించారు. ముఖేష్ ఆధీనం లోని రిలయన్స్ లాభాలకు మూలం రాజకీయ అవినీతేనని ఆర్థిక,సామాజిక,రాజనీతి శాస్త్రవేత్తలు ఘంటా బజాయించి మరీ చెబుతుంటారు. ఇలాంటి అంబానీ పనికట్టుకొని రాష్ట్రానికి వచ్చి సచివాలయంలో కూర్చొని తిరపతిలో జియో సంస్థ ఏర్పాటు ఏసి రోజుకు 10 లక్షల ఫోన్ల తయారీ చేపడతామని, ఏపీ రాజధాని అమరావతిలో ఆర్టీజీఎస్‌లపై ప్రశంసలు కురిపించడానికి ఆయన సీదాసాదా వ్యక్తికాదు. అయితే కొన్ని పత్రికలు రాష్ట్రంలోని రిలయెన్స్ వ్యవహారాలు చూసుకునే మాధవ్‌కు రాజ్యసభ సీటుకోసం వచ్చారని చెబుతున్నది ప్రజలకు నమ్మశక్యంగా లేదు. 19 దేశాల జీడీపీ కంటె ఎక్కువ ఆస్తులు కలిగిన ముఖేష్ అంబానీ, దేశంలోనే ధనవంతుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు కలయిక మతలబు తెలియాలంటే కొన్ని రోజులు ఆగి చూడాల్సిందే.


– ఖాన్

## పోలీసుల ఎదుట విచారణకు వర్మ హాజరు



**హైదరాబాద్ :** 'జీఎస్‌టీ' వెబ్ సిరీస్‌కు సంబంధించిన కేసులో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్‌వర్మ సీసీఎస్ పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. రాంగోపాల్‌వర్మపై సీసీఎస్‌లో సామాజికవేత్త దేవి, ఓ న్యాయవాది ఫిర్యాదు చేశారు. ఓ ఛానల్‌లో జరిగిన జీఎస్‌టీ వెబ్ మూవీ చర్చలో వర్మ తనను దూషించారంటూ దేవి ఫిర్యాదు చేశారు. జీఎస్టీ వ్యవహారం, ఓ మహిళను కించపరిచారన్న అభియోగాలపై వర్మను సైబర్ క్రైం పోలీసులు విచారిస్తున్నారు. వర్మ విచారణకు హాజరైన నేపథ్యంలో సీసీఎస్ పోలీసుస్టేషన్ వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

## మగువల మనుస్సు దోచిన టౌఫా




### ఎముకలకొరికే చలిలో టాప్ లెస్‌గా కవాతు

**2016 రియో** సమ్మర్ ఒలంపిక్స్ ప్రారంభ వేడుకల్లో టోంగ సంప్రదాయ దుస్తులైన నడుముకు కట్టుకునే ఒక వస్త్రం తప్ప ఆచ్ఛాదనలేని చాతీతో మగువల మనస్సు దోచిన పిట నికోలస్ టౌఫాటోఫువా (34) దక్షిణకొరియా శీతాకాలపు విడిది కేంద్రం ప్యాంగ్ చంగా వేదికలో మళ్లీ మెరిసాడు. 2018 వింటర్ ఒలంపిక్స్‌లో ఎముకలు కొరికే చలిలో జరిగిన ప్రారంభోత్సవంలో అదే సంప్రదాయ వస్త్రాలతో నూనె పట్టించిన ఒంటితో ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేశాడు. రెండు ఒలంపిక్స్‌లోనూ టాంగా దేశపు జాతీయ జెండాతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.




మిగిలిన 91 దేశాల అథ్లెట్లు వింటర్ కోట్లు, ట్రాక్ సూట్లు ధరించి జట్ల కవాతులో పాల్గొంటే టోంగా ఫ్లాగ్ బేరర్ పీటర్ అంతచలిలోనూ చిరునవ్వులు చిందిస్తూ ఫ్లాగ్ బేరియర్‌గా ఉన్నాడు. సమ్మర్ ఒలంపిక్స్ వరకు పీటర్ టౌఫా నివసించే టోంగా గురించి ఎవరికీ తెలియదు. అయితే సంప్రదాయ దుస్తుల్లో నూనె ఒంటితో మెరిసిన ఆయనకు అమ్మాయిలు ఫిదా అయిపోయారు. మాకింకా పెళ్లికాలేదు అంటూ అతనికి మెస్సేజ్‌లు, వాట్సప్‌లు పెట్టారు. ఆయన బాడీని చూసిన హాలీవుడ్ నిర్మాతలు అనేక సినిమాలు ఆఫర్లు చేసినా ఆయన తిరస్కరించాడు. సమ్మర్ ఒలంపిక్స్‌లో తైక్వాండోతో బరిలోకి దిగిన టౌఫా, ఇరాన్ ఆటగాడు సజ్జత్ మర్దానీ చేతిలో ఓటమి పాలైనప్పటికీ ప్రేక్షకుల మనస్సులో మాత్రం చోటు సంపాదించుకున్నాడు. దక్షిణ పసిఫిక్ సముద్రంలో 176 దీవుల్లో కేవలం 56 దీవులు మాత్రమే నివాస యోగ్యంగా ఉంటాయి. ఇదే టోంగా సార్వభౌమత్వ దేశంగా పిలుస్తారు. అక్కడ ఎక్కువ మంది క్రైస్తవ మతస్తులుగా ఉంటారు. జనాభా 2,70,000. ఇంత చిన్న దేశం నుంచి వచ్చిన టౌఫా ప్రస్తుతం క్రాస్ కంట్రీ స్కీయర్ గా బరిలోకి దిగబోతున్నాడు.

ప్రస్తుతం శిక్షణ కోసం ఆస్ట్రేలియాలోని బ్రిస్‌బానేలో నివశిస్తూ రోజుకు 6 గంటల పాటు శిక్షణ పొందుతున్నాడు. అంతేకాదు 18 ఏళ్ల నుంచి మోడలింగ్ చేస్తున్న టౌఫా వీధుల్లో ఉండే బాలలను సొంతకాళ్లపై నిలబడేలా విద్య, నైపుణ్యశిక్షణ ఇప్పిస్తూ మనసున్నవాడిగా గుర్తింపు పొందాడు.

## చూపులతో గుచ్చిగుచ్చి చంపకే...

అందమైన అమ్మాయి పైట కొంగుతగిలితేనే గుండెజారిపోయే కుర్రాళ్లకు కనుబొమలు రిథమిక్‌గా ఎగరేసి, కన్నుగీటితే ఏమైపోతారు ? అది తెలియాలంటే ప్రియా ప్రకాశ్ వారియర్‌ను కలవాలి. ఎందుకంటే ఇప్పుడు దేశంలోని కుర్రకారుకు కలల మహారాణి ఆమె..



తాజాగా కొచ్చిలో వాలెంటైన్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఆమెను చూసేందుకు కుర్రాళ్లు ఎగబడ్డారు. ఆమెతో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడ్డారు. అసలు ప్రియని ఒక్కసారి చూస్తే చాలు తమ జన్మ ధన్యమైనట్లు ఫీలైపోయారు కుర్రాళ్లు. ఇంతకీ ఏమైందంటే మలయాళ సినిమాలో మూడు నిమిషాల వ్యవధి ఉండే ' మాణిక్య మలయ పూవి' సాంగ్‌లో ప్రియా కనిపించింది కొన్ని సెకన్లే అయినా... క్రియేట్ చేసిన సెన్సేషన్ అంతా ఇంతా కాదు. కేవలం 26 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోని... అప్‌లోడ్ చేసిన 24 గంటల్లోనే దాదాపు 28లక్షల మంది చూశారు. రిపీట్ చేసుకొని మరీ ప్రియాను చూసి మురిసిపోతున్నారు. ఒక్క చూపుతో కోట్ల మంది కుర్రాళ్ల మనసులను పిండి చేసి, కుర్రాళ్ల గుండెలను మెలి పెట్టేస్తోంది. ఈ రెస్పాన్స్ చూసి ప్రియా సైతం తెగ మురిసిపోతోంది.

ప్రియా కోసం చచ్చిపోతా.. ఆమె కోసం కేరళ వెళ్లిపోతా అంటూ సోషల్ మీడియాలో కుర్రాళ్లు పోస్టుల మీద పోస్టులు చేస్తూ జోకులు పేలుస్తున్నారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే ఆ పేరు, ఆమె వీడియోనే కనిపిస్తున్నాయి. అంతగా యువకులు ఈ మలయాళీ అందానికి దాసోహం అంటున్నారు. ఇక ఈ వీడియోతో ప్రియా వారియర్ క్రేజ్ పీక్స్‌కు చేరిపోయింది. ఈ ముద్దుగుమ్మ ఇన్‌స్టాగ్రాంకు ఒక్కరోజులోనే పదిలక్షల మంది యాడయ్యారు.

ఇప్పటివరకు ఈమెకొచ్చిన ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్‌ల సంఖ్య 30 లక్షలు ఏళ్లతరబడి సెలబ్రిటీలుగా ఉన్న ఎవరికీ ఇంత క్రేజ్‌లేదు. ఆరాష్ట్రానికే చెందిన మలయాళీ సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు ఫాలోయర్సు 7 లక్షల 14 వేల మంది. మరో మలయాళీస్టార్ మమ్ముట్టి తనయుడు తెలుగు, హిందీ చిత్రాల యువనటుడు దుల్కర్ సల్మాన్‌కు దక్షిణాదిలో ఫాలోయింగ్ ఉన్నా అతని పాలోవర్స్ 10 లక్షల 90 వేలు. బాహుబలి తర్వాత అనుష్కాషెట్టికి ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ 20 లక్షలకు పెరిగారు. కాని ఒక్కనైట్‌లోనే ప్రియ అందరికీ వెరీవెరీ ప్రియమైపోయింది. త్రిస్సూర్‌లో ప్రియ ఫస్టియర్ బీకాం చదువుతోంది. నిజానికి ఈ పాట మహ్మద్ ప్రవక్త భార్య గుణగణాల గురించి రాసిన పాట ఇది 70 వ శతకంలో వచ్చినా రీమిక్స్ చేసి ఇప్పుడు వినిపిస్తున్నారు. అయితే ఈ సినిమా దర్శకుడు ఒమర్ లలూకి కొత్త చిక్కొచ్చి పడింది. ఈ పాటను నిషేధించమని హైదరాబాద్‌లోని జామియా నిజామియా ఫత్వా జారీ చేసింది. కేసుకూడా నమోదు చేశారు. అయితే దర్శకుడు ఈ విషయంపై మాట్లాడుతూ సినిమాలోనూ, యూట్యూబ్‌లోనూ ఈ పాటను తొలిగించబోమని దీనిపై న్యాయపోరాటానికి సిద్ధపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ పాటకు మంచి స్పందన వచ్చిన కారణంగా కేరళలోని ముస్లిం పెద్దలను కలుస్తామని లలూ చెబుతున్నారు. 1978లో ఈ పాటను పీఎంఏ జబ్బర్ రాయగా, సంగీతాన్ని కె. రఫీక్ అందించారు.

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com